నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం 2 మార్చి 2023

కోడేరు పోలీస్ స్టేషన్‌ను ముట్టడిస్తాం

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటికాశన్న డిమాండ్

నవతెలంగాణ -మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి/ కోడేరు

మండలంలోని సింగయిపల్లిలో బుధవారం కెవిపిఎస్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ కోడేరు ఎస్ఐ నరేందర్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని లేని పక్షంలో జిల్లాలోని దళితులందరిని సమీకరించి కోడేరు పోలీస్ స్టేషన్ ముట్టడి నిర్వహిస్తామని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి అవమానించిన ఎస్సై నరేందర్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, రమేష్, చంద్రశేఖర్, ఎస్ తిరుపతయ్య, కే తిరుపతయ్య, రాముడు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు



మహబూబ్ నగర్: జిల్లా కేంద్రం వెంకటేశ్వరకాలనీలోని లక్ష్మీహయగ్రీవ ఆలయంలో బుధవారం కర్నాటక రాష్ట్రం మైసూర్ శ్రీవాగీష బ్రహ్మతంత్ర పరకాల మఠస్వామివారు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో స్వామివారు విశేష ఆరాధనలు చేశారు. పరకాల మఠం చాలా ప్రాచీన మఠమని దేవాలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. హయగ్రీవ ఆలయంలో స్వామివారు (గురువారం) విశేష ఆరాధనలు నిర్వహి స్తారని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ ప్రతినిధులు రాఘవాచార్యులు, మోహనకుమార్, గోపాలకృష్ణ తెలిపారు.

పేరుకే టీచర్..



- అమలుకు నోచుకోని హామీలు
- 2015 నుంచి పెంచని మెనూచార్జీలు
- 45 ఏళ్లు దాటినా చట్టబద్ధత కరువు
- ఆందోళనలో అంగన్‌వాడీలు
- ఉద్యోగ భద్రతతోపాటు వేతనాలు పెంచాలి
- ఆర్. శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కనీసవేతనం, ఉద్యోగభద్రత, పింఛన్‌సౌకర్యం కల్పించాలని కోరుతూ... చేసిన ఉద్యమాల ఫలితంగా సీఎం కేసీఆర్ అంగన్‌వాడీలతో ప్రగతిభవన్‌లో సమావేశం అయ్యారు. ఇక నుంచి మీరు అంగన్‌వాడీవర్కర్ అనే పదం కించపరిచినట్లుగా ఉందని, ఇకనుంచి టీచర్ అనే పదంతో సంబోధించాలన్నారు. వేతనాల పెంపుతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని నిండుసభలో హామీ ఇచ్చి రెండేళ్లు కావస్తున్నా... నేటికీ హామీలు నేరవేరలేదు. అంగన్‌వాడీలు మూడురోజులపాటు ఉద్యమాలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికైనా హామీలు నెరవేర్చకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని కార్మిక నాయకులు హెచ్చరిస్తు న్నారు. ఉద్యోగస్తులకు ఊతం ఇస్తుందనుకున్న కేంద్రం అంగన్‌వాడీలకు మొండిచేయి చూపింది. బడ్జెట్‌లో నిధులను 60శాతానికి తగ్గించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలతో అంగన్‌వాడీలకు ఇబ్బందులు తప్పడం లేదు. 2017 నుంచి టీఏడీఏలు చెల్లించడం లేదు. ఇంక్రిమెంట్, ఇన్‌చార్జి అలవెన్సులు ఇవ్వడంలేదు. 2018లో పెంచుతున్నామని ప్రకటనచేసి చేతులు దులుపుకున్నారు. 2015లో నిర్ణయించిన ఆరోగ్య మెనూచార్జీలు నేటికీ పెంచడం లేదు. రోజుకో కొత్తవిధానాన్ని తెచ్చి అంగన్‌వాడీలపై రుద్దుతున్నారు. పనిభారంతో వారు వివిధ ఒత్తడికి గురై అనారోగ్యాల భారిన పడుతున్నారు. అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి కేంద్రం కుట్రలు పన్నుతోంది. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి హక్కుల సాధనతోపాటు అంగన్‌వాడీ వ్యవస్థను రక్షించుకోవడానికి టీచర్లు, ఆయాలు ఉద్యమాలకు సిద్ధమవుతున్నారు.

తమపై ఎందుకు వివక్ష ..



తెలంగాణ వచ్చిన తర్వాత తమను పర్మినెంట్ చేస్తారని ఆశించాం. పర్మినెంట్ చేయకపోగా వివిధ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వేతనాలు పెంచకుండా అనేక విధానాలు తెచ్చి పనిఒత్తడికి గురి చేస్తున్నారు. 2015నుంచి మెనూ పెంచకుండా చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పోషకపదార్థలు ఎలాఅందుతాయి. అందుకే ఆయాలు,టీచర్లు ఉద్యోమాలకు సిద్ధమతున్నాం .

– అధ్యక్షురాలు, రజియాబేగం, నాగర్‌కర్నూల్ ప్రాజెక్ట్

ఉద్యోగభద్రత కల్పించాలి..



అంగన్‌వాడీలకు ఉద్యోగభద్రత కల్పించాలి. 45ఏళ్లపాటు పనిచేసిన సీనియర్‌టీచర్లు ఉద్యోగవీర మణ చేస్తే... కనీసండబ్బులు ఇవ్వడం లేదు. స్త్రీ శిశుసంక్షేమ రంగానికి నిధులు తగ్గిస్తున్నారు. అంగన్‌వాడీల గ్రాట్యూటీ చెల్లించాలని సుప్రీంకోర్టు చెబుతున్నా.. పాలకులు స్పందించడంలేదు. అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వేతనాల పెంపుతోపాటు ఉద్యోగభద్రత కల్పించాలి. లేనిచో ఉద్యమాలను తీవ్రతరం చేస్తాం.

– చంద్రకళ, కార్యదర్శి, నాగర్‌కర్నూల్ ప్రాజెక్ట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో నిధులు పెంచాలి



కేంద్ర, ప్రభుత్వం ఉద్యోగులపై నిర్లక్ష్య దోరణితో ఉంది. నిధులు పెంచకుండా మెరుగైన వ్యవస్థ ఎలా సాధ్యం. 2015నాటి చార్జీలే నేటికి అమలు చేస్తున్నారు. ఎనిమిదేళ్ల కాలంలో ధరలు మూడు రెట్లుపెరిగాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు కేటాయించాల్సి ఉంది. పెరిగిన ధరలతోపాటు ఉద్యోగభద్రత కల్పించాలి. లేనిచో ఉద్యమాలను మరింత తీవ్రతరం చేస్తాం.

-సీఐటీయూ జిల్లా కార్యదర్శి, ఆర్. శ్రీనివాసులు, నాగర్‌కర్నూల్

చేనేత హస్త కళలను ఆదరించాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

భారతీయ సంస్కృతికి పట్టుగొమ్మలైన చేనేత, హస్తకళలను ఆదరించాలని జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఎక్స్‌పో ప్లాజాలో స్వదేశి హ్యాండ్ క్రాఫ్ట్‌సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'చేనేత హస్తకళల ప్రదర్శనను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చేనేత రంగంలోని ఉత్పత్తులు నాణ్యత, మన్నికకు మారు పేరని అన్నారు. జిల్లాకేంద్రంలో అందరికీ అందుబాటులో చేనేత, హస్తకళా ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచి అమ్మడం అభినందనీయమన్నారు. ప్రజలు చేనేత, హస్తకళా ప్రదర్శనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్వ దేశి హ్యాండీ క్రాఫ్ట్ సొసైటీ ఆర్గనైజర్ కె.చిరంజీవి మాట్లాడుతూ.. చేనేత హస్తకళ ప్రదర్శనను ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హస్తకళల ప్రదర్శనలో వివిధరకాల చేనేత వస్త్రాలతోపాటు పోచంపల్లి, నారాయణపేట, గద్వాల, వెంకటగిరి జరీ చీరలు, మంగళగిరి, గుంటూర్ చీరలు, సిల్క్ కాటన్ చీరలు, చందేరి పాటూర్ చీరలు, కాటన్ ప్రింటెడ్ చీరలు, చేనేత దుప్పట్లు, బంజార, గాగ్ర డ్రెసెస్, సోఫా కవర్స్, టవల్స్, నర్సాపురం లేసులతోపాటు ఖాదీ మెటీరియల్‌ను ఉంచినట్లు తెలిపారు. హస్తకళల్లో కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక, కొయ్య బొమ్మలు, రోజ వుడ్, బ్లాక్ మెటల్, వెండి,ముత్యాల ఆభరణాలు, ఇత్తడి, నారపీచు, సిరామిక్ వస్తువులు, స్పటిక, రుద్రాక్ష మాలలు, టెర్రకోట పూల కుండీలు, లెదర్ వస్తువులను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. హ్యాండ్‌లూమ్స్‌పై 20శాతం, హ్యాండీ క్రాఫ్ట 10శాతం డిస్కౌంట్ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

మాణిక్ రెడ్డిని గెలిపించాలి: టీఎస్ యూటీఎఫ్



నవతెలంగాణ-గండీడ్/మహ్మదాబాద్

ఉమ్మడి మండలంలోని వెన్నచెడ్, గండీడ్, మహమ్మదాబాద్‌లోని బాలికల ఉన్నత, కేజీబీవీ పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ కార్యదర్శి శాంతకుమారి బుధవారం హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికలలో ఉపాధ్యాయ పక్షపాతి ప్రశ్నించే గొంతుక అయినపాపన్న గారి మాణిక్ రెడ్డిని గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శాంతికుమారి, గండీడ్, మహమ్మదాబాద్ మండలాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాణిక్ రెడ్డి గత 34సంవత్సరాలుగా ఉపాధ్యాయుల పక్షాన పోరాటం చేస్తూ అనేక విజయాలను సాధించారని అన్నారు. విద్యారంగా పరిరక్షణకు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి చేస్తున్నా పోరాటాలకు వెన్నుదన్నుగా నిలబడగలిగే సామర్థ్యం ఉన్న పాపన్నగారి మాణిక్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటుతో భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మహిళ ఉపాధ్యాయ బృందం, జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమాదేవి, జిల్లా నాయకులు తిరుపతమ్మ, జయంతి, రాజేశ్వరి, అర్చన, గండీడ్ మండల అధ్యక్షులు గంటా శ్రీనివాస్, మహమ్మదాబాద్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, జిల్లా నాయకులు వేణుగోపాల్‌వర్మ పాల్గొన్నారు. ప్రతి

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి : జూపల్లి

పెద్దకొత్తపల్లి : కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపారు. బుధవారం మండల పరిధిలోని నారాయణ పల్లి, తిరునాంపల్లి, చంద్రబండ తండా, చిన్న కార్పాముల గ్రామాల్లో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌తో కలిసి సుడిగాలి పర్యటన చేసి కార్యకర్తలను ఉత్తేజపరిచారు. ప్రతి గ్రామంలోనూ మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు, ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ నృత్యాలు చేస్తూ డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలంటే ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని ఆయన కార్యకర్తల్లో ఉతేజాన్ని నింపారు. ఆయనతోపాటు మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మాజీ జెడ్పిటిసి హనుమంతు నాయక్, సర్పంచులు, తదితరులు ఉన్నారు.

కేంద్రం నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి

నవతెలంగాణ- మిడ్జిల్



కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లె తిరుపతి అన్నారు. మంగళవారం రాత్రి మండలంలో మసిగుండ్లపల్లిలో బీజేపీ మండల అధ్యక్షుడు కావలి నరేందర్ అధ్యక్షత నిర్వహించిన ప్రజాగోసా బీజేపీ భరోసా శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజల ను మోసం చేస్తున్నారని అన్నారు. మళ్లీ ఓట్లకోసం కొత్తవేషం వేసుకొని పార్టీ పేరుమార్చుకొని వస్తున్నారని తెలంగాణ ప్రజానీకం తప్పకుండా కేసీఆర్‌కి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. మండల ఉపాధ్యక్షుడు బండారి నాగేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు కావలి శ్రీశైలం, బూత్ అధ్యక్షుడు ఆంజనేయులు, బీజేపీ నాయకులు శ్రీను, అంజి, వెంకటేష్, మల్లేష్, పవన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగం మరువలేనిది

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సురేష్ మాదిగ



నవతెలంగాణ -మిడ్జిల్

మాదిగ అమరవీరుల త్యాగం మరువలేనిదని, ఎమ్మార్పీఎస్ ఉద్యమం కొనసాగిస్తూ ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సురేష్ మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఎస్సీ వర్గీకరణ సాధనకోసం అసువులు బాసిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సామాజిక, సమానత్వపు పోరులో జాతి భావితరాల భవిష్యత్‌కోసం తమవిలువైన ప్రాణాలను తృణప్రాయంగా వదిలిపెట్టి ఆసువులు బాసిన మాదిగ అమరవీరులకు జాతిపక్షాన సామాజిక ఉద్యమ జోహార్లు అర్పించారు. లక్ష్య సాధన మార్గంలో చూపిన ఆచరణ, నిజాయితీ, నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణ, వెలకట్టలేనివనీ అన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణను సాధించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మావిళ్ల వెంకటయ్య, రా ధాకృష్ణ, పరశురాం, బొల్లెపోగు బాలు, నాయకులు ప్రశాంత్, నాగరాజు, మహేష్, రాజు, లక్ష్మణ్, అరుణ్, సురేష్, చందు, శ్రీకాంత్, బాలు పాల్గొన్నారు.

బ్యాంక్ రుణాలు సకాలంలో చెల్లించాలి

- బ్యాక్ మేనేజర్ రాజశేఖర్

నవ తెలంగాణ -మిడ్జిల్

బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించి, బ్యాంకు రుణాలను ప్రజలు పొందాలని ఏపీజీవీబీ మేనేజర్ రాజశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని ఏపీజీవీబీ బ్యాంక్ ఆధ్వర్యంలో కళాకా రుల బృందంచే బ్యాంకు లావాదేవీలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. తక్కువ వడ్డీతో హౌసింగ్‌లోన్, ప్రధానమంత్రి జీవన యో జన, ప్రధానమంత్రి సురక్షబీమా, ఎస్బీఐ జర్నల్ ఇన్సూరెన్స్, అటల్ పెన్షన్, గోల్డ్‌లోన్, భూములపై రుణాలు తక్కువ వడ్డీతో ఏపీజీవీబీ బ్యాంక్ అందిస్తుందని తెలిపారు. ప్రజలు రుణాలు సక్రమంగా చెల్లించి తక్కువ వడ్డీతో రుణాలు పొందొచ్చని అన్నారు. సైబర్‌నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రవికుమార్, కౌన్సిలర్ సురేష్ రెడ్డి,కళాబృందం శివశంకర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య విద్యార్థిని ప్రీతిది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే..

- మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వైద్య విద్యార్థిని ప్రీతి ఆత్మహత్య ఇది ముమ్మాటికీ ప్రభుత్వహత్యే అని మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. బలిదా నాల ద్వారా రాష్ట్రాన్ని సాధించుకుంటే నేడు ఆత్మ బలిదానాలు కొనసాగుతున్నా యని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసా గుతుందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై దాడికి పాల్పడడం అప్రజా స్వామి కమన్నారు. వరుస డాక్టర్ల ఆత్మహత్యలు దాడుల విషయంలో సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాల్సిందేనని ఆయన డిమాండ్‌చేశారు. నీళ్ల నిధులు నియామకా లను పక్కకు వదిలి సొంత ఆస్తుల సంపాదనలో మునిగి ఉన్నారని ఆయన అ న్నారు. ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యంచేసి అవినీతి రాజ్యమేలుతుందన్నారు. ఈ మధ్యకాలంలో డ్రగ్స్, గంజాయి నియంత్రణ తగ్గడంతో విచ్చలవిడిగా యువత మత్తులో మునిగిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్రం వచ్చాక ఆదాయ వనరుగా మద్యాన్ని ఎంచుకొని విచ్చలవిడిగా అమ్మకాలు కొనసా గిస్తు న్నారని విమర్శించారు. సరైన పరిపాలన కొనసాగితే డాక్టర్ ప్రీతి ఆత్మహ త్య జరిగేది కాదన్నారు. రాష్ట్రం యావత్తు ప్రీతి మృతిపై ఆందోళన జరుగుతుం టే సీఎం ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. వైద్యరంగంలో డా క్టర్లను భర్తీ చేయకపోవడంతో ఈ పరిణామాలు జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. రాజకీయంగా ఎదురుకోలేక కాంగ్రెస్ నాయకులపై భౌతిక దారు లకు పాల్పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమా వేశంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అర్థం రవి, నారాయణగౌడ్, పాండు ఉన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మండలంలో మాచన్‌పల్లిలో బుధవారం నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను మంత్రి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. రోడ్డు నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హాస్పిటల్లో చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న మాచన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు తిరుపతయ్యను పరామర్శించారు. రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన కృష్ణయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొంది స్వగ్రామానికి రాగా సమాచారం అందుకున్న మంత్రి ఇంటికి వెళ్లి పలకరించారు. ఆపద వచ్చిన అభివృద్ధి అయినా తన తరపున పూర్తిగా సహకారంతోపాటు అందుబాటులో ఉంటామని తెలిపారు. మంత్రితోపాటు గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, జెడ్పీటీసీ, ఎంపీపీ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ- బిజినపల్లి

మండలంలోని మంగనూరు, లట్టుపల్లి, గంగారం, షాహిన్ పల్లి, బిజినపల్లి సంత బజార్, హరిజన్ వాడ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను బుధవారం డీఈవో గోవిందరాజులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు కొనసాగుతున్న తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలన్నారు. పదోతరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని వందశాతం ఉత్తీర్ణత సాధించేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాలలోని విద్యార్థుల సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజనం కార్యక్రమం అమలు తీరును ప్రధానోపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. ఆయా పాఠశాలల్లో కొనసాగుతున్న మన ఊరు మనబడి పనులను పరిశీలించి పనులు వేగవంతంగా అయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు.



వివాహవేడుకల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవతెలంగాణ- మిడ్జిల్

మండలంలోని దొనూరు గ్రామంలో బుధవారం జరిగిన నిరుపేద దళిత ఆడబిడ్డ శిరీష వివాహవేడుకల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి రూ. 20వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతకుముందుకు మండలంలోని బోయిన్పల్లిలో ఇన్‌చార్జి ఎంపీపీ తిరుపతమ్మరవి గౌడ్ నూతన గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు రవిగౌడ్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు జంగారెడ్డి, నారాయణరెడ్డి, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు సుదర్శన్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

హక్కులకోసం కదం తొక్కిన అంగన్వాడీలు

- అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- నూతన విద్యా చట్టాన్ని రద్దు చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే గోపాల్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

అంగన్వాడీల వ్యవస్థను నష్టం చేసే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం తీసుకొస్తున్నా నూతన విద్యాచట్టాన్ని రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే గోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీడీపీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ధర్నాలో పా ల్గొని ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు కనీస వేతనాలు రూ. 26 వేలు ఇవ్వాలని, ఐసీడీఎస్ నష్టం కలిగించే నూతన విద్యావిధానం చట్టం రద్దు చేయాలని, బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నాలుగులేబర్ కోడ్లను ఉపసంహరించాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లగా గుర్తించి హెల్పర్లుగా నియమించాలన్నారు. జీవో నెంబర్ 14,19లను వెంటనే ఉపసంహరించాలని తదితర డిమాండ్ల ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వ్యవస్థ వచ్చిన తర్వాతనే గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన పేదపిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారన్నారు. ఇన్ని పనులు చేస్తున్నా వీరికి కనీస వేతనాలు అమలు చేయకుండా వెట్టిచాకిరి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయించుకుంటున్నాయ న్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు అంగన్వాడీ వర్కర్లు వివిధ పోరాటాలు చేసి కొన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని పేర్కొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని నేడు, రేపు అంగన్వాడీలు వంటవార్పు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లికురుమూర్తి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పుష్పలత మాట్లాడుతూ.. అంగన్‌డీలకు కనీసవేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగభద్రత లాంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న టీఏడీఏలు ఇతర బిల్స్ చెల్లించాలన్నారు. అనంతరం అంగన్వాడీలు ప్రదర్శనగా సీడీపీవో ఆఫీసు నుంచి విద్యుత్‌ కార్యాలయం మీదుగా పిక్నిక్ హోటల్‌సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చంద్రకాంత్, రాజ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అధ్యక్ష కార్యదర్శులు భరత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల: అంగన్వాడీల హక్కులు సాధించేవరకు ఉద్యమాన్ని ఆపమని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లా నాయక్ హెచ్చరించారు. బుధవారం అంగన్వాడీల రాష్ట్రస్థాయి సమ్మెలో భాగంగా జడ్చర్ల ఐసీడీఎస్ కార్యాలయం నుంచి అంగన్వాడీ ఉపాధ్యాయులచే భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పనులకోసం అంగన్వాడీలను వాడుకుంటూ వారికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని, నిత్యవసర ధరలను 12శాతం పెంచి వారికి కనీస వేతనం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వం కొత్తగా తీసుకొస్తున్న విద్యాచట్టాన్ని వెనక్కి తీసుకోవాలని అంగన్వాడీలకు వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడీల హక్కులకోసం రాష్ట్రవ్యాప్తంగా మూడురోజులపాటు ధర్నా చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ల తరబడి అంగన్వాడీలకు టీఏడీఏలు ఇవ్వడం లేదని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో గ్రాట్యూటీ ఇవ్వడం లేదని ఆరోపించారు. అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేదంటే భవిష్యత్‌లో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సంయుక్త కార్యదర్శి తెలుగు సత్తయ్య, అంగన్వాడీ జిల్లా కో-శాధికారి సరోజ, జిల్లా కార్యదర్శి ప్రభావతి, నాయకురాలు గౌసియాబేగం, సుజాత, నీలావతి, మంజుల, రంగమ్మ, స్వాతి, సుశీల, అలివేలు, మహమూదా, తార, పద్మ తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్ నగర్‌లో..




జడ్చర్లలో..



ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

నవతెలంగాణ వనపర్తి/రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని రాయగడ్డ వీధిలో మొదటి బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతమ్మ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుంచి స్వయంగా బోనమెత్తి రాయగడ్డ వీధి బొడ్రాయికి బుధవారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్స్ బండారి కృష్ణ, కాగితాల లక్ష్మీనారాయణ, మహిళా కౌన్సిలర్స్ శామ్ భువనేశ్వరి, తిరుమల్ ఆలేఖ్య, ఆవుల రమేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సూర్యవంశం గిరి, జీవి ప్రశాంత్, శివ, మహిళలు సాయిలీల, ఈశ్వరమ్మ సుజాత, అక్కల జ్యోతి , ప్రమీల, కవితచ, కైరున్ బేగం, శైలజ తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు మారినా.. బోర్డులో మారని పేర్లు ..!



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో సమాచార హక్కు చట్టం బోర్డులో వైద్యులు డాక్టర్ ఎస్ లక్ష్మణ్ పటేల్, ఎండీ ఖాజా సైఫుద్దీన్, బది లీపై వెళ్లారు. అయినప్పటికీ వారే పేర్లే బోర్డులో దర్శనమిస్తుండడం గమనార్హం. అధికారులు బదిలీ అయిన ఇంకా వారి పేర్లు బోర్డుపై దర్శనమిస్తుండడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

- జిల్లా గౌరవ అధ్యక్షుడు పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి నారాయణమ్మ
- ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా , వినతి

నవతెలంగాణ - వనపర్తి

అంగన్వాడీ వ్యవస్థకు నష్టం కలిగించే నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి బీ నారాయణమ్మ డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వనపర్తి అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బుధవారం సమ్మె, ధర్నా చేపట్టారు. విద్యుత్తు సబ్ స్టేషన్ ప్రహరీకి అనుకొని టెంటు వేసుకొని ఉదయం11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ధర్నా నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి సీడీపీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసి సూపర్వైజర్లు హజిరాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుట్ట ఆంజనేయులు, బీ. నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బీ. కవిత, వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు జి. జ్యోతి, కార్యదర్శి సుమతి తదితరులు మాట్లాడారు. అంగన్వాడీలకు నష్టం కలిగించే నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యుటి చెల్లించాలని, చివరి జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అంగన్వాడీలను వర్కర్లు కాదు.. మీరు టీచర్లని గౌరవించాలని అన్నారని పేర్కొన్నారు. టీచర్లతో సమానంగా అంగన్వాడీలకు వేతనం ,పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు . 2018 అక్టోబర్లో కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు టీచర్లకు 1500, హెల్పర్స్‌కు 1250 రాష్ట్ర ప్రభుత్వం ఏరియాస్ తో సహా వెంటనే చెల్లించాలని కోరారు. ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ,అంగన్వాడీలకు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. అంగన్వాడీలకు ఆఫ్ లైన్, ఆన్లైన్ పనితో పని భారం పెరిగిందని ఎన్. హెచ్. టీ.ఎస్ యాప్‌ను రద్దు చేయాలని ,మట్టి ఖర్చులకు 50,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. 20 డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా మార్చి ఒకటి రెండు మూడు తేదీల్లో సమ్మె జరుగుతుందని ఈ సమ్మెను మొదటిరోజు విజయవంతం చేసిన అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు మినీ వర్కర్లకు సిఐటియు జిల్లా కమిటీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు టీచర్లు హెల్పర్లు మినీ వర్కర్లు సెంటర్లు బందు చేసి సమ్మెలో పాల్గొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వనపర్తి ప్రాజెక్టు నాయకులు అరుణ, దేవకమ్మ, విజయ, ఊర్మిళ, ఇందిరా, సునంద, భాగ్యలక్ష్మి, డీ లక్ష్మి సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో..



వనపర్తిలో..

తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలలో అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని గుర్తుచేశారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో అంగన్వాడీ ఉద్యోగులకు హెల్త్ కార్డులు కూడా మంజూరు చేయడం పశ్చిమ బెంగాల్ కేరళ వివిధ రాష్ట్రాల్లో రిటర్మెంట్ బెనిఫిట్స్ పండుగ బోనస్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. టీచర్లతో సమానంగా వేతనం తదితర సౌకర్యాలను ప్రగతి భవన్ సమావేశంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు రిటైర్మెంట్ టీచర్లకు రూ. ఐదు లక్షలు, హెల్పర్లకు రూ.3 లక్షలు, ఇస్తువేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని కొన్నేళ్లుగా అంగన్వాడీ ఉద్యోగులు రాష్ట్రంలో అడుగుతున్నా 2002 మే నెలలకు అంగన్వాడీ ఉద్యోగులు 1972 గ్రాడిటీ చట్టం సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం దానిని అమలు చేయడం లేదని వాపోయారు. వేసవికాలంలో ప్రభుత్వ పాఠశాలలతో పాటు సమానంగా అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా 20 డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మార్చి 2,3 తేదీలలో వంటావార్పు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు ,ఈ సమ్మెను జయప్రదం చే యాలని కోరారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య వంశం రాము, అంగన్వాడీ యూనియన్ నాయకులు రాధ, లక్ష్మీదేవి, శాంతా బాయి, సుగుణబై, మంజుల, అలివేల, అనురాధ, తిరుపతమ్మ, భారతి, వెంక టేశ్వరమ్మ పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

పెబ్బేరు : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాజు డిమాండ్ చేశారు. బుధవారం పెబ్బేరు ప్రాజెక్టు కార్యాలయం ఎదుట మొదటి రోజు సమ్మె ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని అన్నారు. వారంతా బడుగు , బలహీన వర్గాలకు చెందిన మహిళలు అధికంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 40 సంవత్సరాలకు పైగా ఐసీడీఎస్ లో పనిచేస్తూ పేదప్రజలకు సేవలు అందిస్తున్నా ఉద్యోగ భద్రత , చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకపోవడంతో అంగన్వాడీ ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

సమ్మె ప్రారంభం

ఆత్మకూరు : అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మార్చి ఒకటి నుంచి మూడు రోజుల పాటు కొనసాగనున్న అంగన్వాడీ టీచర్ల సమ్మె బుధవారం ప్రారంభమైంది. ఆత్మకూరు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్ల సమ్మె పట్టణంలోని సీడీపీఓ ఆత్మకూరు ప్రాజెక్టు కార్యాలయం ఎదుట కొనసాగించారు. ఈ సందర్భంగా జిల్లా సహా కార్యదర్శి శ్రీహరి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. అనంతరం సీడీపీఓ భారతి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్యన్ రమేష్, సీఐటీయూ నాయకుడు భారతీయుడు, అంగన్వాడీ అధ్యక్షులు శారదమ్మ , అంగన్‌వాడీ నాయకులు సంధ్యారాణి, నాగేంద్రమ్మ ,వనజ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో..



పెబ్బేరులో..

మంత్రి పేరు చెప్పుకుని ..బెల్లం విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

వనపర్తి రూరల్ :మంత్రి పేరు, అధికారుల పేరు చెప్పుకుని బెల్లం అమ్మకాలు నిర్వహించి ఎక్కువ రేట్లకు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అఖిల పక్షం ఐక్యవేదిక వారి ఆధ్వర్యంలో బెల్లం గది ముందు ధర్నా చేశారు. బెల్లం ఎక్కువ రేట్లకు అమ్మిలక్షల్లో లాభాలు గడిస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు కోరారు . ప్రజలను మోసం చేస్తున్న వారిని అరెస్ట్ చేయాలని అధ్యక్షుడు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. బెల్లం పేరుతో కమిషన్లు తింటున్న ప్రజాప్రతినిధులు, అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను, మంత్రిని కోరారు. వనపర్తిలో నేటి నుండి ఉగాది పండుగ వరకు బెల్లం రూ.50 లకే ప్రతి కిరాణాల్లో అమ్ముటకు ఎక్సైజ్ శాఖ, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వనపర్తి ఎక్సైజ్ సిఐ సుభాష్ చందర్ రావుకు వినతిపత్రం అందజేశారు. దళారుల మాటలు విని సారా తయారు చేసే వారికి బెల్లం అమ్ముతున్నట్లు కారణం చూపి కిరాణం దుకాణాలపై కేసులు నమోదు చేస్తే ధర్నా చేస్తామని హెచ్చరించారు. వనపర్తిలో ధనవంతులకు, మంత్రి పేరు చెప్పుకుని బెల్లం వ్యాపారం చేసే వారికి,పరోక్షంగా సహకరించే అధికారులకు భయపడే ప్రసక్తి లేదని,వారిపై హైకోర్టుకు, లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కిరాణం దుకాణాల్లో అమ్మాల్సిన బెల్లం వర్తక సంఘం కార్యాలయంలో అమ్మాలని ఏ చట్టంలో ఉందని ప్రశ్నించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జానంపేట రాములు, పొట్టి నేని గోపాలకృష్ణ నాయుడు, సుధాకర్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, మిల్క్ బాలు, సాయి పాల్గొన్నారు.

సంఘంపై తప్పుడు ప్రచారం..

వనపర్తిలో కాసులకు అలవాటైన వారు వర్తక సంఘంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వర్తక సంఘం అధ్యక్షుడు కొత్ర రామకృష్ణ చెప్పారు. వనపర్తిలో బెల్లం ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని ప్రచారం చేయడం సరికాదన్నారు. ప్రైవేటు కార్పొరేట్ షాపుల కన్నా తక్కువ ధరకు కిరాణం దుకాణాల ద్వారా ప్రజలకు ఇస్తున్నామన్నారు. తప్పుడుప్రచారం చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

సంత స్థల పరిష్కారానికి కృషి : ఆర్డీఓ



పెబ్బేరు : పెబ్బేరు పట్టణ అభివృద్ధికి కల్పతరువు లాంటిది ప్రతి శనివారం జరిగే సంత. ఆ స్థలం వేణుగోపాలస్వామి ఆలయం పేరిట ఉండటంతో స్థలాన్ని సంత కోసం కేటాయించాలని కొన్నేళ్ల నుంచి పట్టణ ప్రజలు పాలకులు కోరుతున్నారు. ఆలయ అర్చకులు స్థలం తమదే అంటూ కోర్టును ఆశ్రయించారు.ప్రస్తుతం సమస్య కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ స్థలాన్ని శాశ్వత పరిష్కారంలో భాగంగా బుధవారం వనపర్తి ఆర్డీఓ పద్మావతి ల్యాండ్ సర్వేయర్ ఏడీ బాలకృష్ణ, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రె స్వామి సమక్షంలో సర్వే నిర్వహించారు. పూజారి కుటుంబ సభ్యులు సైతం సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. గత ఐదు నెలల కిందట అధికారులు సర్వే చేసి 12 ఎకరాల 20 గుంటలు స్థలంలో సంత కొనసాగుతుందని సర్వే రిపోర్టు ప్రభుత్వానికి ఇచ్చారని ఆర్డీఓ తెలిపారు. దాని ప్రకారమే జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పరివార్ ఆదేశాల మేరకు స్థలాన్ని సర్వే చేయించామన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పాలకవర్గం పెబ్బేరు పట్టణం దినదిన అభివృద్ధి చెందుతుందని, సంత విక్రయాలు కూడా పెరిగిపోయాయని, మొత్తం 18 ఎకరాల స్థలాన్ని సంతకు కేటాయించాలని కోరారు. ప్రస్తుతం 15 ఎకరాలకు పైగా స్థలంలో సంత కొనసాగుతుందని పాలకవర్గం ఆర్డీవోకు వివరించారు. గతంలో ఎవ్వరికి చెప్పకుండా కేవలం 12 ఎకరాల 21 స్థలంలో మాత్రమే సంత కొనసాగుతుంది అని సర్వే చేయించిన విషయం ఎవరికీ తెలియదని పేర్కొన్నారు. ఆలయ పూజారులు, ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని పెబ్బేరు పట్టణ అభివృద్ధికి తోడ్పడే విధంగా స్థలాన్ని కేటాయించాలని ఆర్డీవో పద్మావతి దృష్టికి తీసుకువచ్చారు. వారి సూచన మేరకు ప్రస్తుతం సంత జరుగుతున్న స్థలాన్ని సర్వే చేయించారు. ఆ నివేదికను జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని, వారి ఆదేశాల మేరకే నిర్ణయం తీసుకుంటారని పురపాలకవర్గానికి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహసీల్దార్ విజయసింహ, పుర కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి సర్వేర్లు తదితరులు పాల్గొన్నారు.

సేవలతోనే వైద్యులకు గుర్తింపు

- ప్రజా వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ శారదా మురళీధర్



వనపర్తి రూరల్ : సేవల ద్వారానే వైద్యులకు మంచి గుర్తింపు దక్కుతుందని ప్రజా వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ శారదా మురళీధర్ లు అన్నారు. శుక్రవారం ప్రజా వైద్యశాలలో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పురస్కరించుకొని బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. అందరి సహకారంతో వనపర్తిలో ప్రజా వైద్యశాలను నెలకొల్పి తక్కువ ఫీజుతో పేదలకు వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందుతూ ఈ నెల 3నాటితో 35 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా తమ ప్రజా వైద్యశాలలో ప్రముఖ వైద్య నిపుణుల చేత ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అతి త్వరలోనే ఈ ఆసుపత్రిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా ఏర్పాటు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. శిబిరంలో అన్ని రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. జనరల్ సర్జరీ విభాగానికి సంబంధించినవి హెర్నియా, హైడ్రోసిల్ ,ఫిస్టులా, అపెండిక్స్, సుంతి ,ఫైల్స్ ,ఫిషర్, గడ్డలు, షుగర్, పుండ్లు, థైరాయిడ్‌లకు ఉచితంగా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మెగా వైద్య శిబిరం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో డాక్టర్ ప్రత్యూష , డాక్టర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై శిక్షణ పూర్తి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి : ఈ నెల 13న జరిగే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఐడీఓసీ మందిరంలో బుధవారం మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన మాస్టర్ ట్రైనర్లు ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇచ్చారు. జిల్లాలో ఏడు పోలింగ్ కేంద్రాలలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో 1335 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మధుకర్, రవీంద్రబాబు, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక కొరత తీర్చాలని ధర్నా



ఆత్మకూరు : మున్సిపాలిటీతో పాటు గ్రామీణ ప్రాంతాలలో ఇసుక కొరత తీర్చాలని కోరుతూ రైతు సంఘం , వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అమర చింత తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బీ. వెంకటేష్, వ్యవసాయ ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ మాట్లాడుతూ.. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వమే తక్కువ ధరకు ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. సాండ్ బుకింగ్ ద్వారా ప్రభుత్వం సరఫరా చేసినప్పటికీ ధర ఎక్కువగా ఉండడంతో ప్రజలు ఆసక్తి చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యతతో కూడిన ఇసుకను ప్రజలకు తక్కువ ధరకే ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. ఎడ్లబండ్ల ద్వారా ఇసుకను ఇళ్లా నిర్మాణాలు కు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల నాయకులు చంటి ,వెంకటేష్, శేఖర్ ,రవి ,సూరి ,తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ రిజిస్ట్రేషన్‌కు మంత్రి హాజరు

వనపర్తి : తన వ్యవసాయ పనుల నిమిత్తం కొత్తగా తీసుకున్న అగ్రికల్చర్ ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ నిమిత్తం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం వనపర్తి ఆర్టీవో కార్యాలయాన్ని సందర్శించి రిజిస్ట్రేషన్ చేయించారు. మంత్రి తన వాహన రిజిస్ట్రేషన్ చేయించుకొని అలాగే కార్యాలయం లావాదేవీల వివరాలను ఆర్టీవోను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ స్వంత భవనం గురించి చర్చించారు. త్వరలో స్వంత భవనం నిర్మాణానికి కావలసిన డబ్బులు మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి సి. రామేశ్వర్ రెడ్డి, యం వి ఐ అవినాష్ నాయక్ చౌహన్, ఏ యం వి ఐ సతీష్,ఏ ఓ సాబేర భాను, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమోషన్,బదిలీల షెడ్యూల్‌ను పునప్రారంభించాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



వనపర్తి : వాయిదా పడిన ప్రమోషన్ బదిలీల షెడ్యూల్‌ను ప్రభుత్వం జోక్యం చేసుకొని పునప్రారంభించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు .విద్యాభివృద్ధికి ,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రచారం బుధవారం వనపర్తి పట్టణంలో నిర్వహించారు. జెడ్పీహెచ్ఎస్ చిట్యాల, హరిజన్ వాడ, బీసీ రెసిడెన్షియల్ పాఠశాల,టిమ్రీస్ పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత విద్యారంగం పూర్తిగా సంక్షోభంలో నెలకొందన్నారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. రవి ప్రసాద్ గౌడ్ ,డీ కృష్ణయ్య, నాయకులు బీ వెంకటేష్, లక్ష్మణ్ నాయక్ ,ఏ వెంకటేష్,భగవంతు,రఫీ, అర్జున్ నాయక్, శివరాజు హనుమంతు, సుభాస్ తదితరులు పాల్గొన్నారు.

ఔత్సాహిక రైతులకు ఆహ్వానం

వనపర్తి : ఉద్యాన కళాశాలలో గ్రామీణ యువత, ఔత్సాహిక రైతులకు ఉద్యాన రంగంలో వ్యాపార అవకాశాలపై పెద్దమందడి మండలం మోజర్ల ఉద్యాన కళాశాలలో ఒకరోజు జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కో ఆర్డినేటర్, మోజెర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పిడిగం సైదయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యన రంగ ఉత్పత్తులతో గ్రామీణ యువతకు వ్యాపార అవకాశాలపై దేశస్థాయిలోని నిపుణులతో ఒకరోజు జాతీయ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ శ్రీమతి నీరజ ప్రభాకర్ రానున్నారని తెలిపారు. ఈ జాతీయ శిక్షణ కార్యక్రమంలో ఉద్యాన రంగ నిపుణులు, బయోటెక్నాలజీ శాస్త్రవేత్తలు, విజయపథంలో ఉన్న ప్రైవేటు సంస్థల సీఈవోలు ప్రధాన వక్తలుగా పాల్గొంటారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన అభ్యర్థుల నుంచి ఎంపిక చేసిన 30 మందికి ఈనెల 3న ఉద్యాన కళాశాలలో జాతీయ శిక్షణ శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఉద్యానరంగంలో స్టార్ట్ అప్ లు, ఔషధ, సుగంధ ద్రవ్య మొక్కల ఆధారిత వ్యాపారం,డిజిటల్ మార్కెటింగ్ అవకాశాలపై అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ఆత్మకూరు : మండలంలోని గుంటిపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులే ఉపాధ్యాయులుగా వ్యవ హరించి తోటివిద్యార్థులకు పాఠాలు బోధించారు. జిల్లా అధికారిగా గోవర్ధన్, మండల అధికారిగా శ్రీవల్లి, ప్రధానోపా ధ్యాయులుగా చరణ్‌లు వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు ఉమా శంకర్ , మండల ఆర్పీ సౌమ్య , విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోండి

పెబ్బేరు : ప్రభుత్వంప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయి అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పరివార్ ఆదేశాల మేరకు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత కంటి వెలుగు సెంటర్ 8 వ వార్డ్ ప్రైమరీ స్కూల్ దగ్గర ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్-పర్సన్ మాట్లాడుతూ ఉచిత కంటివెలుగు కార్యక్రమాన్ని కాలనీ ప్రజలు వినియోగించుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులకు విద్యను అందించడమే ధ్యేయం

కేజీబీవీ ప్రత్యేకాధికారి శివలీల (ఇంటర్వ్యూ)



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని బాలకిష్టపురం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి శివలీల బుధవారం పలు విషయాలు"నవ తెలంగాణ"తో, పలు విషయాలు వెల్లడించారు.

నవతెలంగాణ : ఇక్కడ కేజీబీవీని ఎప్పుడు ప్రారంభించారు?

ప్రత్యేకాధికారి: 2011లో ప్రారంభించారు.

నవతెలంగాణ : ఈ విద్యాలయంలో ఏఏ తరగతులకు విద్యాభ్యాసం కొనసాగుతున్నది?

ప్రత్యేకాధికారి : 6నుంచి ఇంటర్మీడియట్ వరకు. ఇంటర్మీడియట్ ఈ ఏడాది కొత్తగా ప్రారంభించారు.

నవతెలంగాణ : ఇంటర్మీడియట్‌లో ఏ గ్రూపులు ఉన్నాయి.?

ప్రత్యేకాధికారి: సీఈసి, ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూపులు ఉన్నాయి.

నవతెలంగాణ : ప్రస్తుతం ఇంటర్మీడియట్‌లో ఎంతమంది విద్యార్థులకు విద్యాభ్యాసం కొనసాగుతుంది.?

ప్రత్యేకాధికారి: మొత్తం రెండు గ్రూపులకు 27 గురు విద్యార్థులకు విద్యను కొనసాగిస్తున్నారు.

నవతెలంగాణ : ఉపాధ్యాయులు ఎంతమంది పనిచేస్తున్నారు?

ప్రత్యేకాధికారి : ఏడుగురు , అదనపు సిబ్బంది ఒక ఏఎన్ఎం, అటెండర్ ,పీఐటీ , పదిమంది ఇతర సిబ్బంది పనిచేస్తున్నారు.

నవతెలంగాణ : మీరు ప్రత్యేక అధికారిగా ఎలా ఎంపిక కాబడ్డారు?

ప్రత్యేకాధికారి : ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక కావడం జరిగింది.

నవ తెలంగాణ : ఇదివరకు ఎక్కడ పని చేశారు?

ప్రత్యేకాధికారి : మొదటిసారి ఇక్కడే నియామకం జరిగింది.

మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ



కొత్తకోట : నేషనల్ అకాడమీ ఆఫ్ కంస్ట్రక్షన్ ఆధ్వర్యంలో కార్మిక శాఖ సహకారంతో కొత్తకోట మండలం నిర్వేన్ గ్రామంలో లేబర్ కార్డ్ కలిగిన కార్మిక కుటుంబాల మహిళలకు టైలరింగ్‌లో మూడు నెలల పాటు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం గ్రామ పంచాయతీలో ప్రారంభించారు. శిక్షణలో భాగంగా మహిళలకు అన్ని రకాల డిజైన్‌లు, బ్లౌస్ లు, డ్రెస్ లు అన్ని మోడల్స్ లలో శిక్షణ ఇచ్చి అనంతరం సర్టిఫికెట్‌ను అందజేస్తారని సర్పంచ్ విశ్వనాథ్ తెలిపారు. శిక్షణలో భాగంగా వీరికి డ్రెస్ స్టేషనరీ, కుట్టు కు కావలసిన మెటీరియల్ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్, న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ నిజలింగప్ప, మండల మేస్త్రి సంఘ అధ్యక్షుడు వెంకటయ్య, నిర్వేన్ మేస్త్రి సంఘ అధ్యక్షుడు నరసింహ, శిక్షకురాలు కవిత, గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ చేయాలి : జిల్లా ఉపాధ్యక్షుడు

కొత్తకోట : 2017 సంవత్సరం నుంచి ఇప్పటివరకు కొత్తకోట మండలంలో 16 వందల మందికి పైగా ఐదు సంవత్సరాలు నిండిన వారిని రేషన్‌కార్డులో మీసేవ ద్వారా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికీ రేషన్ బియ్యం పంపిణీ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. బుధవారం కొత్తకోట డిప్యూటీ తాహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు రేషన్ బియ్యం అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ఐదు సంవత్సరాల పాటు బియ్యం పంపిణీ చేయక పోవడం దారుణమన్నారు. ప్రతి కుటుంబానికి రేషన్ తెల్ల కార్డులను పంపిణీ చేయాలని కోరారు. గతంలో రేషన్ షాపుల ద్వారా 9 రకాల వస్తువులు బియ్యంతో పాటు చక్కెర కందిపప్పు మంచి నూనె గోధుమలు ఉప్పు గోధుమపిండి గ్యాస్‌నూనె తదితర సరుకులు అందించేవారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వెంటనే ప్రభుత్వం తొమ్మిది రకాల వస్తువులను రేషన్ షాపుల ద్వారా వినియోగదారులకు పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో రాములు యాదవ్ ,విజయ్, వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, తిరుపతయ్య పాల్గొన్నారు.

డోలారోహరణంలో నాయకులు


ఆత్మకూరు : పట్టణంలోని ఎనిమిదో వార్డులోని నరేందం కుమారుడి డోలారోహరణ కార్యక్రమానికి నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, మేదరి సంఘం నారాయ ణపేట జిల్లా అధ్యక్షులు కోన రాజశేఖర్, 9వవార్డు కౌన్సిలర్ మడ్లా రామ కృష్ణ, ఆత్మకూరుపట్టణ మేదరి గౌరవ అధ్యక్షులు కొండయ్య, అధ్యక్షులు మేదరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఆత్మకూరు : పట్టణంలోని నాలుగో వార్డ్ కు చెందిన మాల దాసరి కురుమూర్తి అమ్మ బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నాయకులు వారి కుటుంబాన్ని సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు అశ్విని కుమార్, మండ్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'గ్యాస్ ధరలను తగ్గించాలి'

వనపర్తి రూరల్ : వంటగ్యాస్ ధరల పెంపుతో గృహిణులకు కంటనీరు తెప్పిస్తుందని పెంచిన రూ.50లు తగ్గించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పీ. కళావతమ్మ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో ఆమె మాట్లాడారు. ఇప్పటికే వనపర్తి లో సిలీండర్ ధర 1160 కి ఇస్తున్నారని పెంపుతో 1210 కి పెరగనుందని పేర్కొన్నారు. త్వరలోనే కేంద్రానికి మహిళలు తగిన విధంగా బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు.



కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ- అచ్చంపేట

తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి భూపాలపల్లిలో మాట్లాడుతుండగా టీఆర్ఎస్ గుండాలు అడ్డుకున్నారని దీనికి నిరసనగా బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సయ్య యాదవ్ మాట్లాడారు.. రేవంత్‌రెడ్డి కి వస్తున్న జనాదరణను చూసి టీఆర్ఎస్ నాయకులకు నిద్రపట్టడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కటకం రఘురాం, మాజీ ఎంపీపీ రామనాథం, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కశన్న యాదవ్, కపిలవాయి శేఖర్, సుశీలమ్మ, మహబూబ్ అలీ, భారత్, టౌన్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్‌పాష, టౌన్ ఉపాధ్యక్షుడు విష్ణు, బాలకృష్ణ, చందు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజయ్ యాదవ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహేశ్‌యాదవ్, వెంకటరమణ, సలేశ్వరం, మత్రునాయక్, అమీర్, మౌలానా, రాము, సాయిలు, సింగిల్ విండో డైరెక్టర్ లింగమయ్య, గురునాయక్, కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు..



నవతెలంగాణ- కొల్లాపూర్

బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం కొల్లాపూర్ పట్టణానికి చెందిన 6,7,9 వార్డుల కు చెందిన యువకులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా అహర్నిశలు పనిచేస్తున్నామని అన్నారు.ప్రతీ కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని అజిలపుర్, భైరాపూర్, లాల్‌తండా, కుందారం తండా గ్రామాల్లో భుధవారం గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ చేపట్టారు. పశువైద్య అధికారి శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ.. రైతులు మూగజీవాలకు సీజనల్ వ్యాధులు రాకుండా నట్టల నివారణ మందులు తాపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కలే లక్ష్మమ్మ, కవిత, ఎంపీటీసీ కేషమోనీ లక్ష్మమ్మ , సిబ్బంది నరేష్‌రెడ్డి, నర్సింహ, ఫణీందర్‌రెడ్డి, శ్రీనివాసులు, తిరుపతయ్య, మోగులయ్యా, సాయిబాబా, బాలు, విజయేందర్ పాల్గొన్నారు.

బిజినేపల్లి: సామూహిక నట్టల నివారణ కార్యక్రమంలో బాగంగా జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖాధికారి డా.జి.వి. రమేష్ మండల కేంద్రంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గోర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గోర్రెల కాపరులు తమ జీవాలను వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమములో మండల పశు వైద్యాదికారిని డా. జీవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంకమోనికుంట గ్రామానికి చెందిన ముకురాల రామకృష్ణ(28) అనే యువకుడు బుధవారం వ్యవసాయ పొలంలో ఉరి వేసు కుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. ముకురాల రామకృష్ణ తల్లిదండ్రులు హైదరాబాదులో నివాసం ఉంటారు. రామకృష్ణ ఒంటరిగా అంకమోనికుంటలోనే నివాసముంటు మేస్త్రి పనులకు వెళ్తుంటాడు. బుధవారం వ్యవసాయ పొలానికి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు గుర్తించి రామకృష్ణ ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. రామకృష్ణ మృతికి గల కారణాలు తెలియలేదు.

బాధిత కుటుంబానికి మాజీ ఎంపీపీ పరామర్శ..

ఆత్మహత్యకు పాల్పడిన రామకృష్ణ కుటుంబాన్ని మాజీ ఎంపీపీ జయప్రకాష్ బుధవారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం కుటుంబానికి రూ. 5 వేల ఆర్థికసాయం అందజేసి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

జిన్నింగ్ మిల్లు పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - అచ్చంపేట



అప్పులు చేసి కష్టపడి పండించిన పత్తి రైతులను నిలువునా దోపిడీకి గురి చేస్తున్న జిన్నింగ్ మిల్ యాజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చేతులు భావితండా గ్రామ రైతులు మూడావత్ హేమ్ల, మూడావత్ భారతి బుధవారం చెన్నారంలోని లలితాఉమామహేశ్వర జిన్నింగ్ మిల్ ఆవ రణలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పత్తి రైతు లకు మార్కెట్ ప్రకారం సరైన ధరను ఇస్తామని మొదట నమ్మ బలికించి తదుపరి పత్తిని జిన్నింగ్ మిల్లులో దిగుమతి చేసుకొని కిందపరిచిన తర్వాత వివిధ రకాల కారణాలు చెబుతూ ఒప్పుకున్న ధర కంటే తక్కువ చెల్లిస్తామని రైతులను నిలువునా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. మొ దట పత్తిని రూ. 7150 రూపాయల వరకు క్వింటాల్‌కు కొనుగోలు చేస్తామ ని చెప్పి పత్తిలో నాణ్యత లేదని డబ్బులు తక్కువగా ఇస్తామని పేచిపెడుతు న్నారని ఆరోపించారు. అలాగే ఒక క్వింటాల్‌కు ఒక కేజీ పత్తిని తరుగు కింద పట్టుకుంటున్నారని, 100కు 1-50 పైసలు పట్టుకుంటున్నారని ఇలా రకర కాల కారణాలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అధికా రులు తక్షణమే స్పందించి రైతులను మోసం చేస్తున్న జిల్లింగ్ మిల్ వ్యాపా రులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతు సమస్యలు తెలుసుకుంటున్న మేనేజ్ విద్యార్థులు

నవతెలంగాణ -బిజినేపల్లి

జాతీయ విస్తరణ యాజమాన్య సంస్థ (మేనేజ్, హైదరాబాద్)లో అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ చదువుతున్నా 20 మంది విద్యార్థుల బృందం పాలెం వ్యవసాయ కళాశాలలో ఉంటూ ఫిబ్రవరి 24నుంచి వారం రోజుల గ్రామ యాత్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలను సందర్శించి రైతులతో వివిధ సమస్యలను చర్చిస్తున్నారు. బిజినెస్ మేనేజ్మెంట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ రెండో సంవత్సరం కోర్సులో భాగంగా వారం రోజుల పాటు వ్యవసాయ అనుబంధ రంగాల్లో రైతులకు అందుబాటులో ఉన్న వివిధ పథకాలు, మార్కెటింగ్, పంట సాగు, వాటి తెగుళ్ల, విత్తనాలు, ఎరువులు వాడకం వ్యవసాయ లావాదేవీలు ప్రభుత్వ పథకాలపై తదితర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కేవీకే పాలెంలో చేపడుతున్న వివిధ విస్తరణ కార్యక్రమాలు, ప్రదర్శనాక్షేత్రాల నిర్వహణ, భూసార పరీక్షా కేంద్రం, వరి విత్తనోత్పత్తి, తదితర క్షేత్రాల నిర్వహణ గురుంచి శాస్త్రవేత్త డాక్టర్ టి. ప్రభాకర్ రెడ్డి వివరించారు. ఈ పర్యటనలో కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ బి. రాజశేఖర్, పీజీడీఎం బ్యాచ్ కో-ఆర్డినేటర్ ప్రసాద్, విద్యార్థులు యశ్వంత్, భార్గవ్, ప్రవీణ్, సచిన్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం: ఎస్సై

నవతెలంగాణ-తెలకపల్లి

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికీ అప్రమత్తత అవసరమని ఎస్సై వి ప్రదీప్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్సనల్ లోన్స్ ఇస్తామని ఆన్లైన్‌లో వచ్చే మెసేజ్‌లకు ఎవరూ ప్రలోభపడరాదని వివిధ రకాల గిఫ్టులు మీకు వచ్చాయని మెసేజ్ ఓటిపి చెప్పండని అడిగినప్పుడు ఎవరూ ఓటీపీ చెప్పకూడదని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా కొత్తవ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు సమాచారం అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఆంజనేయులు, దశరథం



ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు రూ. 26వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య

నవ తెలంగాణ- కందనూలు

అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీడీపీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి అనంతరం సీడీపీవో సంగీతకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. 2017లో అంగన్వాడీకు కేంద్రప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. మరొకవైపు చాలీచాలని వేతనాలు, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి అంగన్వాడీలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. 1972 చట్టం ప్రకారం దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు గ్రాట్యూటీ చెల్లించాలని, సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చిందని, ఎనిమిదినెలలవుతున్న నేటికీ అంగన్వాడీలకు గ్రాట్యూటీ చెల్లించడం లేదన్నారు. అంగన్వాడీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ఆన్లైన్ పనిపేరుతో వివిధ రకాల యాప్‌లు తీసుకొచ్చి అంగన్వాడీలకు పని భారాన్ని విపరీతంగా పెంచుతున్నారన్నారు. 2017 నుంచి టీఏ, డీఏలు, ఇంక్రిమెంట్, ఇన్‌చార్జి, అలవెన్సులు 2018 కేంద్రం పెంచిన వేత నాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె సందర్భంగా సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్రప్రభుత్వంపై సమరశంఖం పూరి స్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షుడు వర్ధం పర్వతాలు, జిల్లా కో-శాధికారి కొంపల్లి అశోక్, అంగన్వాడీ ప్రాజెక్టు కార్యదర్శి చంద్రకళ, రజియా, సుచిత్ర, యాదమ్మ వెంకటమ్మ, అంజనమ్మ, అలివేల, భాగ్య, జయమ్మ, సుమిత్ర, సావిత్రి, కృష్ణవేణి, వెంకటమ్మ పాల్గొన్నారు.

కొల్లాపూర్: అంగన్వాడీ ఉద్యోగులకు 30శాతం పీఆర్‌సీ వర్తింపచేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రాజెక్టు అంగన్వాడీ ఉద్యోగులు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఆవరణలో సమావేశాన్ని సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి పట్టణంలో భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి 1,2,3 తేదీలలో జరిగే అంగన్వాడీల సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు పింఛన్, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు కే నీరజ, కార్యదర్శి సాయిలీల, ఉపాధ్యక్షురాలు నిర్మల, సహాయ కార్యదర్శి వరలక్ష్మి, టి లక్ష్మిదేవి, నిర్మల, రమాదేవి, పుష్ప, లక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలంటూ.. బుధవారం అచ్చంపేట



కందనూలులో..

ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివా సులు, జిల్లా కార్యదర్శి పార్వతమ్మ మాట్లాడారు.. ఈనెల 1,2,3 తేదీలలో జరిగే అంగన్వాడీల సమ్మెను అంగన్వాడీలందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీల కు కనీస వేత నం రూ. 26వేలు ఇవ్వాలని, పింఛన్ సౌకర్యం కల్పించాలని, టీచర్‌కు రూ. 5 లక్షలు, హెల్పర్‌కు మూడు లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 2017లో పెంచిన జీతాలను తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వా డీలపై పనిభారాన్ని తగ్గించాలని, కేంద్ర, ప్రభుత్వం తీసుకొచ్చిన నా లుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రేపటి నుంచి జరిగే సమ్మెను అంగన్వాడీలందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లాసహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్, అంగన్వాడీ ఉద్యోగులు, బుషీర, పద్మ, గంగమ్మ, జ్యోతి, రాములమ్మ, సుగుణమ్మ, మల్లమ్మ, కలమ్మ, లక్ష్మి, పద్మ,హెల్పర్స్ పార్వతమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు: ఈ నెల 1,2, 3 తేదీలలో జిల్లా కేంద్రంలో జరిగే అంగన్వాడీల సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మండలంలోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు మల్లేష్ మాట్లాడుతూ.. అంగన్వాడీలు ఎదు ర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెను విజయవంతం చేయాలని అంగన్వాడీలను కోరారు. హెల్త్‌కార్డులు, ఇంక్రిమెంట్లు బకాయిలు చెల్లించాలని, అంగన్వాడీ ఖర్చులకు సంబంధించి 250 రూపాయల నుంచి 2 వేలకు పెంచాలని డిమాండ్ చేశా రు. అనంతరం తదితర డిమాండ్లను కూడిన వినతిపత్రాన్ని సీడీపీవో లక్ష్మికి అంద జేశారు. అంగన్వాడీలు శాంత, మంజుల, లక్ష్మమ్మ, రాధ, కౌసల్య, రాజశ్రీ తదితరులు ఉన్నారు.



కొల్లాపూర్‌లో..



బల్మూర్‌లో..



అచ్చంపేటలో..

గ్రామ అభివృద్ధికి కృషి..



వెల్దండ: కంటోనిపల్లి గ్రామ అబివృద్ధికి కృషిచేస్తానని సర్పంచ్ పెద్ది రామకృష్ణ అన్నారు. బుధవారం గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యం కోసం సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.గ్రామంలో ని దాదాపు అన్ని కాలనీల్లో సీసీరోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక మం లో ఉప సర్పంచ్ సురేందర్ , వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బంజారా భవన్ మంజూరికి వినతి..

వెల్దండ: మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామానికి బంజారాభవన్ మంజూరు చేయాలని బుదవారం మంత్రి సత్యవతి రాథోడ్‌కు గ్రామ సర్పంచ్ అంజి నాయక్గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భం గా సర్పంచ్ అంజి నాయక్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సూ చన మేరకు మంత్రికి వినతిపత్రం అందజేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తండా నాయక్ శ్రీను నాయక్, వార్డ్‌మెంబర్, నరేష్, సురేం దర్, భుజంగం తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



తిమ్మాజిపేట : మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబాగాంధీ ప్రభుత్వం పాఠశాలలో విద్యా ర్థులకు సైబర్‌నేరాలపై పోలీస్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై శంషోద్దీన్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రత్యేక శిబిరాన్ని బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుర్తు తెలియని వ్యక్తులు లింకులను పంపిస్తారని ఆ లింకులను ఓపెన్ చే యొద్దన్నారు. ఆన్లైన్లో మీ డబ్బులు పోగొట్టుకుంటే 1930 నెంబర్‌కు 24 గంటల్లోపు సమాచారం ఇవ్వాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫలా నా బ్యాంకు నుంచి తమ అకౌంట్ గురించి సమాచారం అడిగితే ఎట్టి పరిస్థితు ల్లోనూ ఇవ్వొద్దన్నారు. తమ ఓటీపీ వివరాలు ఇతరులకు చెప్పొద్దని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య, కానిస్టేబుల్ హరిదాస్, చైతన్య పాల్గొన్నారు.

మండల ఎంపీడీవోగా శ్రీనివాసులు

నవతెలంగాణ- వెల్దండ:

మండల నూతన ఎంపీడీవోగా శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములుగు మండలం నుంచి బదిలీపై



వెల్దండ ఎంపీడీవోగా బదిలీపై వచ్చారు. మండల ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం పాటు పడతానని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ప్రధానంగా వేసవి కాలంలో వనం నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి వచ్చే హరితహారం నాటికి మొక్కలు సంసిద్ధం చేస్తామని తెలిపారు.

సాగుచేసిన పంటలను నమోదు చేయాలి

- జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ - తెలకపల్లి

రైతులు యాసంగిలో సాగు చేసిన పంటలను వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం మండల పరిధిలోని పర్వతాపూర్‌లో రైతులు సాగు చేసిన పంటలను ఏవో డి సందీప్‌కుమార్‌రెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాసంగిలో రైతులు వారి పొలంలో సాగు చేసిన పంటలు, రకం, సాగు చేసిన విస్తీర్ణాలను ఆయా గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవ సాయ విస్తరణ అధికారులు పంట పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పంటలను నమోదు చేస్తారని ఆసమయంలో రైతులు పొలాలలో అందుబాటులో ఉండి, వారు సాగుచేసిన పంటలకు సంబం ధించిన వివరాలను తెలపాలని కోరారు. పంటసాగు నమోదు చేసుకోవడం వలన రైతులు వారి పంట ఉత్పత్తుల ను అమ్ముకోవడానికి పంటనష్టం జరిగినప్పుడు అంచనా వేయడానికి ఉపయో గపడు



తుందని రైతులు తప్పకుండా పంట నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు భార్గావ్ సాగర్, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం

- ఏఐసీసీ జాతీయ కార్యదర్శి చల్లా వంశీ చంద్ రెడ్డి

నవ తెలంగాణ -వెల్దండ

ప్రజా సమస్యల పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైయ్యాయని ఏఐసీసీ జాతీయ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి ఆరోపించారు. బుదవారం మండల పరిధిలోని కమటోనిపల్లిలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ స్వామి ఆధ్వర్యంలో హాత్ సేహాత్ జోడో యాత్రను ఏఐసీసీ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చల్లా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించాయని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. అదేవిధంగా ఇటీవల విద్యుత్‌షాక్ ప్రమాదాలతో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న పెద్దాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, ద్యాప వెంకట్ రెడ్డి, బెల్లే హరీష్‌ల ను బుధవారం ఎఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి పరామర్శించారు. విద్యుత్ షాక్‌తో గాయపడ్డ బెల్లే హరీష్ కు రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కిసాన్‌సెల్ తాలూకా అధ్యక్షుడు పర్వతరెడ్డి, సింగిల్ విండోడైరెక్టర్ వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, రషీద్, కొండల్‌యాదవ్, రమేష్, భరత్‌గౌడ్, మండల, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్లపల్లి శేఖర్, కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు రమేష్‌నాయక్, కిషోర్‌రెడ్డి, రాంరెడ్డి, అనిల్ రెడ్డి, అయ్యన్న, ప్రశాంత్, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : మండలంలోని కోనాపూర్‌లో బుధవారం హత్‌సే హత్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గ్రామంలోని గడపగడపకు తిరుగుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని, వరంగల్ డిక్లరేషన్‌లోని అంశాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తున్నారు. ప్రజలు టీఆర్ఎస్ పాలనతో విసుక్కుపోయి ఇందిరామరాజ్యం రైతురాజ్యం కావాలని కోరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్యామ పరశురాములు, మండల అధ్యక్షుడు పండిత్‌రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్, ధర్మారెడ్డి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కామ మల్లయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవో, తాసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేటలోని బుధవారం ఆర్డీవో, తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ మోతిలాల్ ఆకస్మికగా తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. కార్యాలయాల్లోని రికార్డుల నిర్వహణపై సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ఆర్డీవో పాండునాయక్, తహసిల్దార్ కృష్ణయ్యలతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ ఎస్. రాములు నాయక్, రెవిన్యూ గిర్దవర్ కృష్ణాజి, సిబ్బంది అంజి పాల్గొన్నారు.

15లోగా వందశాతం కలెక్షన్ చేయాలి

- డివిజనల్ పంచాయతీ అధికారి కే. వెంకటయ్య

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

ఈ నెల 15లోగా వందశాతం పన్నులను రికవరీ చేయాలని, ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ దృష్ట్యా గ్రామ పంచాయతీ పరిధిలో పొలిటికల్ ఫ్లెక్సీలు వెలువకుండా నివారించాలని అచ్చంపేట డివిజనల్ పంచాయతీ అధికారి కే. వెంకటయ్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఉప్పునుంతల మండలంలోని వెల్టూర్ పంచాయతీ రికార్డులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనిఖీల్లో భాగంగా గ్రామపంచాయతీ రికా ర్డులను, గ్రామ పంచాయతీలో చేపడుతున్న సైడ్ కాల్వ పనులు, కూడికలీత రోడ్లపై పరిశుభ్రత తదితర అంశాలను గురించి వివరించారు. ఈ నెల 15 వరకు అన్ని గ్రామ పంచాయతీలలో వందశాతం టాక్స్ కలెక్షన్ చేయాలని, ఎమ్మెల్సీ ఎన్నికలకోడ్ అమల్లో ఉన్నందున గ్రామంలో ఎక్కడ కానీ పొలిటికల్ ఫ్లెక్సీలు ఉన్నట్లయితే వెంటనే తీసివేసేందుకు సిబ్బందికి ఆదేశాలు ఇచ్చా మన్నారు. వెల్టూరులో ఉన్నఫ్లెక్సీని పంచాయతీ సిబ్బందితో తొలగింపు చేశారు.

సమగ్ర విచారణ నిర్వహించాలి

నవతెలంగాణ -కందనూలు

వార్డెన్ వేధింపులు తట్టుకోలేక శ్రీ చైతన్య రెసిడెన్షియల్ క్యాంపస్‌లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నా షాద్నగర్‌కు చెందిన సాత్విక్ మంగళవారం రాత్రి సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతిచెందారు. నరేశ్ మృతికి హాస్టల్‌వార్డెన్ వేధింపులే కారణమని మృతిడి తండ్రి, విద్యార్థులు ఆరోపించారు. అదేవిధంగా సాత్విక్ ఆత్మహత్య అనంతరం ఆస్పత్రికి తీసుకెళ్లడానికి కనీసం ఎలాంటి వాహనాన్ని సమకూర్చకపోవడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ ఉద్యమం కై ఎంతోమంది విద్యార్థులు బలిదానాలు చేసుకున్నారు. కానీ నేడు ఇలాంటి ఘటనలు రోజురోజుకు అధిక సంఖ్యలో చోటుచేసుకుంటుయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యావ్యవస్థపై ఆలోచించి, ప్రభుత్వ రెసిడెన్షియల్, ప్రైవేట్ రెసిడెన్షియల్‌పై మితిమీరి విద్యార్థులను ఇబ్బంది పెడితే కళాశాలల యాజమాన్యం, హాస్టల్ వార్డెన్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

పదో బెటాలియన్‌లో కంటి వెలుగు

నవతెలంగాణ- ఇటిక్యాల

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు పథకంలో భాగంగా బుధవారం బీచుపల్లి పదవ బెటాలియన్‌లో బెటాలియన్ సిబ్బందికి, కుటుంబ సభ్యులకు, ఎర్రవల్లి గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా కంటి పరీక్షలు అయిన వెంబడి వారికి అద్దాలు, మెడిసిన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం బెటాలియన్ కమాండెంట్ శ్రీ బి.రామ్ ప్రకాష్ అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు , డాక్టర్ రవిశంకర్, రాజారావు సిబ్బంది పాల్గొన్నారు.

ఆశయాలు కొనసాగిస్తాం

నవతెలంగాణ- కోడేరు

బోడ శివయ్య ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వి పర్వతాలు అన్నారు. మండల పరిధిలోని సింగయ్ పల్లిలో బు ధవారం సిపిఎం నాయకులు బోడ శివయ్య సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. పర్వతాలు హాజరై మాట్లాడుతూ సిపిఎం పార్టీలో నిరంతరం పనిచేసి న బోడ శివయ్య మరణం పార్టీకి తీరని లోటు అని బుధవారం నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. బోడ శివయ్య ఆశయాలను కొనసాగి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండ ల కార్యదర్శి పి నరసింహ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్ కేంద్ర పరిశీలన



నవతెలంగాణ-అలంపూర్

పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చిన్నారులకు వేస్తున్న వాక్సినేషన్ కేంద్రాన్ని బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ వెంకటేష్ పరిశీలించారు. మాత, శిషు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని చిన్నారుల తల్లితండ్రులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ద్వారా టీబీ, క్షయ, కోరింతదగ్గు, కంఠసరిపి, ధనుర్వాతం, కామర్లు, న్యూమోనియా తదితర వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చునని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలు, హెల్త్ సిబ్బంది చిన్నారుల తల్లిదండ్రులకు వాక్సినేషన్ ఆవశ్యకతను తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువ నాయకులు సురేష్, ఏఎన్‌ఎం సురేఖ, ఆశా కార్యకర్తలు శివలింగమ్మ, పద్మావతి, భారతి, పద్మ , ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ - కృష్ణ

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై విజయభాస్కర్ అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ప్రతినెల మొదటి బుధవారం సైబర్ నేరలతో జరుగుతున్న మోసాలను అరికట్టడంలో భాగంగా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వివరించారు. ఎవరైనా మిమ్మల్ని మెసేజ్ ఫోన్ కాల్స్ ద్వారా మీకు బ్యాంక్ వివరాలు అడిగితే వాళ్ళ సైబర్ నేరగాలని గుర్తించలాని అన్నారు. మీకు తెలియని వ్యక్తులు కాల్ చేసి , మీ ఫోన్ లో లింకు ద్వారా , మీ బ్యాంకు ఖాతా వివరాలను అడిగితే వాళ్ళ ఆన్లైన్ మోసగాలని గుర్తుంచుకొని వెంటనే డయల్ 100 లేదా 1930 ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిజామోద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బహుజన రాజ్యామే లక్ష్యం: బీఎస్పీ

నవతెలంగాణ- ఇటిక్యాల

నవ తెలంగాణ : రాష్ట్రంలో బహుజన రాజ్యమే లక్ష్యమని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు గద్దెపాగ మణికుమార్ అన్నారు. ఇటీవల అలంపూర్ నియోజకవర్గంలో ప్రారంభమైన బహుజన రాజ్యాధికార యాత్రకు సంఘీభావం ప్రకటిస్తూ బుధవారం ఇటిక్యాల మండలంలోని పలు గ్రామాల నుంచి బీఎస్పీ కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన రాజ్యాధికార యాత్ర పేరుతో గ్రామ గ్రామాన పర్యటిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ మైనార్టీ అగ్రవర్ణ పేదల అభివృద్ధి బహుజన రాజ్యంతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిరుపాల్, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, గద్వాల నియోజకవర్గ కార్యదర్శి చింతరేవుల ముని, సీనియర్ నాయకులు ఎం జీ కృష్ణ, ధర్మవరం రాముడు, ఆకే పోగు రాంబాబు, నాగరాజు, ఆకే పోగు బిసన్న, వీరేష్, యాక్తపురం నాగరాజు ఉన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తాం

మార్క్ ఫైడ్ జనరల్ మేనేజర్ భాస్కర్ రెడ్డి.

నవ తెలంగాణ - ఉండవెల్లి

పప్పు సెనగలు మార్కెట్కు తెచ్చిన రైతులు ఇబ్బందులు పడకుండా చూస్తానని మార్క్‌ఫైడ్ జనరల్ మేనేజర్ భాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం అల్లంపూర్ చౌరస్తా లోనే వ్యవసాయ మార్కెట్ యార్డులో సొసైటీ కొనుగోలు ద్వారా పప్పు సెనగల కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. రైతుల ఇబ్బందులు ఎదుర్కొనకుండా అన్ని విధాలుగా వసతులు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. లారీల ట్రాన్స్పోర్ట్ సమస్య లేకుండా వచ్చిన కొనుగోలు చేసిన పప్పు సెనగలను వెంటనే రవాణా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నాణ్యతంగా ఉండే పప్పు శనగలు మాత్రమే కొనుగోలు చేస్తామని, రైతులు ముందస్తుగా పప్పు శనగలు చెత్తాచెదారం మట్టి లేకుండా తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధర ప్రకారం రైతు లబ్ధి పొందాలంటే ఆన్లైన్లో నమోదు చేసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గజేంద్ర రెడ్డి , మోహన్ రెడ్డి , అధికారులు , అనధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు: సీఐ

నవతెలంగాణ - మక్తల్

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని మక్తల్ సీఐ సీతయ్య అన్నారు. బుధవారం ఉదయం మక్తల్ హైవే పై నారాయణపేట ఎక్స్ రోడ్‌లోని రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ గారు మాట్లాడుతూ ఈ నారాయణపేట జిల్లా ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నేషనల్ హైవే 167 పై రోడ్డు ప్రమాదాల నివారణకు సీఐ నేషనల్ హైవే అథారిటీ అధికారులతో వివిధ గ్రామాల నుంచి హైవేకి కలిసే రోడ్ మార్గాలకు స్పీడ్ బ్రేకర్ వేయాలన్నారు. స్పీడ్ బ్రేకర్ల దగ్గర వైట్ పెయింట్ వేసి, ఇండికేషన్ గుర్తులు వేయించాలని సూచించారు. గ్రామాల నుంచి వాహనాలు హైవే రోడ్డు పైనకి వేగంగా రాకుండా వాహనాలను గుర్తించే విధంగా స్పీడ్ బ్రేకర్లు, ఇండికేషన్ గుర్తులు ఉండాలని సూచించారు. వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా నేషనల్ హైవే 167 పై వివిధ గ్రామాల నుంచి హైవే రోడ్డుకు వచ్చే రోడ్డు మార్గాల పై స్పీడ్ బ్రేకర్స్ , వైట్ పెయింట్ ఇండికేషన్ గుర్తులు వేయించడం జరుగుతుందని వాహనదారులు గమనించి తమ వాహనాలను జాగ్రత్తగా నడిపి సురక్షితంగా తమ ఇంటికి చేరాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు రాష్ డ్రైవింగ్ చేయరాదని పేర్కొన్నారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, రాంగ్ రూట్లో వాహనాలు నడపొద్దని, హెల్మెట్ సీట్ బెల్ట్ విధిగా ధరించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధన తప్పకుండా పాటించాలని వాహనదారులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు ప్రాణానికి ముప్పు

- మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ- ధరూర్

మూగజీవాలు ప్లాస్టిక్ కవర్లను తింటే ప్రాణానికి ముప్పు వాటిల్లుతుందని మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ అన్నారు. బుధవారం గద్వాల పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో జములమ్మ దేవస్థానం దగ్గర వున్న ఫంక్షన్ హాల్ యాజమాన్యంతో ప్లాస్టిక్ కవర్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పాల్గొని మాట్లాడారు. ప్రతి మంగళవారం జరిగే జములమ్మ అవ్వను చేయడానికి ఇతర ప్రాంతాల నుంచి ఎక్కడి ఎక్కడినుండో వచ్చి జములమ్మ అవ్వను చేసి తమ మొక్కలను చెల్లించుకోని వెళ్తుంటారన్నారు. వారు ఏర్పాటు చేసుకున్న టెంట్ల దగ్గర ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లను తదితర వస్తువులు అలాగే వదిలేసి వెళుతుంటారని, దీంతో ఈగలు, దోమలు చేరి వ్యాధులు ప్రభలే అవకాశముందన్నారు. ప్లాస్టిక్ కలర్లను గేదెలు, ఆవులు, మేకలు,వంటి జంతువులు తినడంతో వాటి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. ప్లాస్టిక్ తగలపెట్టినప్పుడు వేలువడే విషకాలుష్యంతో ప్రజలు ఆరోగ్యం దెబ్బతినే అవకాశముందని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థలను అక్కడే వదిలేస్తున్నందున ఫంక్షన్ హాల్ యజమానులకు నోటీసు ఇవ్వడం జరిగింది, ఫంక్షన్ హాల్ యజమానులకు ఈ సమావేశంలో భాగంగా ఇప్పటి నుంచి ఫంక్షన్ హాల్ పరిసర ప్రాంతం నందు వారే స్వయంగా పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.నర్సింహా , సానిటరీ ఇన్స్పెక్టర్, మన్సూర్, రంగన్న, జవాన్లు, ఫంక్షన్ హాల్ యజమానులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ పనుల పరిశీలన

నవతెలంగాణ - ధరూర్

గోనుపాడు వద్ద ఉన్న డంపింగ్ యార్డ్‌లో ఉన్న వ్యర్థాలు, చెత్త చెదారంను మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజల్లో చైతన్యం వచ్చి తడి,పొడి చెత్తను వేరువేరుగానే ఇస్తున్నారన్నారు. గతంలో ఒక న్యూస్ చానల్‌లో వచ్చిన కథనానికి స్పందించి అక్కడికి వెళ్లి వ్యర్థ పదార్థాలను పరిలించారు. అతి త్వరలోనే ఐటీసీ కంపెనీ ద్వారా అగ్రిమెంట్ చేసుకొని ప్రాసెసింగ్ అయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నర్సింహా, కౌన్సిలర్ టీ. శ్రీను, పార్టీ నాయకులు రంజిత్ జనార్దన్‌రెడ్డి, రిజ్వాన్, అధికారులు పాల్గొన్నారు.



అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ - నారాయణపేట టౌన్

సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ఎదుట అంగన్వాడీ వర్కర్లు సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెకు సీఐటీయూ జిల్లా కన్వీనర్ బలరాం హాజరై మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు మేరకు అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులతో సమానంగా అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు వేతనం ఇవ్వాలని, పదవీ విరమణ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 2018 అక్టోబర్ లో కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనం 1,500లు వెంటనే ఇవ్వాలని అన్నారు. ఉద్యోగ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలన్నారు. 2017 నుంచిపెండింగ్లో ఉన్న టీఏ,డీఏ బిల్లులు చెల్లించాలని ,గ్యాస్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏ. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుమల్ గిద్ద గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రమని చెప్తున్నా ముఖ్యమంత్రి అంగన్వాడీ వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా అంగన్వాడీ వర్కర్ల జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి సీడీపీఓ కార్యాలయంలో వివిధ డిమాండ్లతో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, పవన్ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన అంగన్వాడీ యూనియన్ నాయకులు ఇందిర, లక్ష్మీరాణి, శారద, లక్ష్మీబాయి, అర్చన, కృష్ణవేణి, నందిని, తదితరులు పాల్గొన్నారు.

ధరూరు: జోగులాంబ గద్వాల జిల్లాలోని జిల్లా కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల సమ్మెలో భాగంగా గద్వాల సీడీపీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి సీడీపీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాదిమంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నార నిన్నారు. గత 40 సంవత్సరాల నుంచి ప్రజలకు సేవలు అందిస్తున్నా వీరికి కనీస వేతనం, పెన్షన్, ప్రమాద ,ఆరోగ్య బీమా , ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధత సౌకర్యాలు ప్రభుత్వాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కర్ణాటక, తమిళనాడు పాండిచ్చేరిలలో అక్కడి ప్రభుత్వాలు అంగన్వాడీలకు హెల్త్ కార్డులు, పశ్చిమ బెంగాల్ , కేరళ రాష్ట్రాలలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ , పెన్షన్ , పండగ బోనస్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. టీఏ,డీ ఏ లు , ఇంక్రిమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్ హెచ్ టీ ఎస్ యాప్‌ను రద్దు చేయాలని , పని



నారాయణపేట టౌన్‌లో..

భారం తగ్గించాలని అన్నారు. కార్యక్రమంలో నరసమ్మ , మోహన్ , అమ్మ వనజ శారద, రేణుక, యాస్మిన్ , సౌభాగ్య , మాధమ్మ పాల్గొన్నారు.

మక్తల్ : అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని జిల్లా గౌరవ అధ్యక్షులు జీ.వెంకట్రాంరెడ్డి అన్నారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ మూడు రోజుల సమ్మె పిలుపులో భాగంగా మొదటిరోజు మక్తల్ ప్రాజెక్ట్ కేంద్రంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ లో నిధుల కేటాయింపులు తగ్గించి ఐసీడీఎస్ ను నిర్వీర్యం చేస్తున్నాయని అన్నారు. ఈ పథకానికి నిధులు పెంచి మరింత సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉండగా తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను తెచ్చి స్కీం వర్కర్ల కు,కార్మిక వర్గానికి తీరని నష్టం కలిగించే చర్యలకు పునుకొన్నదన్నారు. తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ పీ. ఆంజనేయులు మాట్లాడుతూ అంగన్వాడీ లు ఐక్యంగా పోరాడి సమస్యలను పరిష్కరించు కోవాలని సంఘీబావం ప్రకటించారు. సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ గోవింద్ రాజ్ మాట్లాడుతూ అంగన్వాడీలకు పని భారం తగ్గించాలని, అధికారుల వేధింపులు ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి మంజుల, సెక్టార్ నాయకురాల్లు విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, చంద్రకళ, సురేఖ, యశోధ, మణెమ్మ, రామేశ్వరి, జయమ్మ, విజయలక్ష్మి, ప్రసన్న, కృష్ణవేణి, గంగమ్మ, రాగసుధ, సుకన్య, సునంద, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



ధరూరులో..



మక్తల్‌లో..

పనుల్లో వేగం పెంచాలి

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ మాయాంక్ మిట్టల్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పేట కలెక్టర్, అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు. పనులలో వేగం పెంచాలని త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలో హైదరాబాద్ రోడ్ లో ఏర్పాటు చేస్తున్న పార్కు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. పగిడి మారి సమీపాన గల డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. పట్టణంలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించి తడి పొడి చెత్తను వేరు చేసే విధానాన్ని, వేరు చేసిన అనంత రం వ్యర్థాలతో ప్లాస్టి రీసైకిల్ ప్లాస్టిక్ ద్వారా డోర్ మైట్, రబ్బర్ టైల్స్ , నాన్ రీసైకిల్ ద్వారా ఆయిల్ తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. ఈద్గా ప్రహరీ



పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ విజయభాస్కర్, మున్సిపల్ కమిషనర్ సునీత, ఏ ఈ మహేష్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రతి నెలలో మొదటి బుధవారం సైబర్ నేరాల పై ప్రజలకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు, కాలనీవాసులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు మోసపోవద్దన్నారు. ఆన్లైన్లో తక్కువ ధరకే వాహనాలు, వస్తువులు దొరుకుతాయని రకరకాలైన మోసపూరిత మాటలకు ప్రజలు మోసపోకూడదని సూచించారు. గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని అందుకోసం జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా మిమ్మల్ని మెసేజ్ ఫోన్ కాల్స్ ద్వారా మీకు బ్యాంక్ వివరాలు అడిగితే వాళ్ల సైబర్ నేరగాలని గుర్తించి వారికి ఎలాంటి సమాచారం ఇవ్వరాదని తెలిపారు. జిల్లా పరిధిలో ప్రజలకు విద్యార్థులకు సైబర్ నేరాలపై



పోలీసులు బుధవారం విస్తృతంగా అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లయితే 1930 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

అలంపూర్ నియోజకవర్గానికి వెయ్యికోట్లివ్వాలి: బీఎస్పీ



నవ తెలంగాణ- అలంపూర్

బాన్సువాడ నియోజకవర్గానికి రూ.50 కోట్లు ప్రకటించిన కేసీఆర్ అలంపూర్ నియోజకవర్గానికి వెయ్యి కోట్లు విడుదల చేయాలని డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.బుధవారం బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా అలంపూర్ మండలంలోని ఇమాంపూర్ లింగనవాయి, క్యాతూర్ తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆర్డీఎస్ కాలువ మరమ్మత్తులు, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, ఇళ్ల నిర్మాణాలు వంటి అనేక పనులు పెండింగ్‌లో ఉన్నాయని వీటిని పూర్తి చేయడంలో అధికార పక్షం నేతలు విఫలమయ్యారని విమర్శించారు. బీజేపి అధ్యక్షులు బండి సంజయ్ యూపీ ఫార్ములా అంటే ఏమిటో చెప్పాలన్నారు. పేదల ఇండ్లు కూల్చడం, పేదలపై దాడులు చేసి చంపడం, మహిళలపై అత్యాచారాలు చేయడమే యూపీ ఫార్ములానా అని ప్రశ్నించారు. తెలంగాణలో మతోన్మాద రాజకీయాలను రానివ్వమన్నారు. సిరిసిల్లలో డబుల్ బెడ్రూం పట్టాలు పంచిన కేటీఆర్‌కు అలంపూర్ కనిపించడం లేదా అని నిలదీశారు. సిరిసిల్ల విద్యార్థుల వలే తెలంగాణ విద్యార్థులందరికీ సహాయం అందించాలని, అత్యధికంగా కరెంట్ బిల్లులు వసూలు చేస్తూ 24 గంటల కరెంట్ ఇవ్వడం లేదని విమర్శించారు. అలంపూర్ నియోజకవర్గానికి అగ్రికల్చర్, వెటర్నరీ, పాలిటెక్నిక్ కళాశాల కావాలని, అలంపూర్ మున్సిపాలిటీకి రూ.20 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీలకు ఎలాంటి సాయం అందడంలేదన్నారు. అన్ని సమస్యలకు ఏకైక మార్గం బహుజన రాజ్యం రావడమేనన్నారు. బహుజన రాజ్యంలోనే బహుజనుల బతుకులు మారుతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా అధ్యక్షులు కేశవరావు, మహిళా నాయకురాలు రాములమ్మ, నియోజకవర్గ నాయకులు మహేష్, కనకంబాబు, సుంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న అధికారులు

- మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

నవతెలంగాణ - అయిజ

జిల్లా కేంద్రంలో డీపీవో ఆఫీస్‌ను తగలబెట్టిన దుండగులను గుర్తించకుండా జిల్లా అధికారులు అధికార పార్టీ కొమ్ముకాస్తున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ అన్నారు. బుధవారం అయిజ పట్టణ పరిధిలో ఉన్న కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో అధికార పార్టీ నాయకులు గ్రూప్ రాజకీయాలతో అభివృద్ధిని పక్కన పెట్టి స్వలాభాల కోసం మద్యం, మైనింగ్ ,ఇసుక మాఫియాలతో మునిగితేలుతుంటే జిల్లా ఉన్నతాధికారులైన ఎస్పీ ,కలెక్టర్ అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. జిల్లా కేంద్రమైన గద్వాల నడి బొడ్డున డీపీఓ ఆఫీసు, రికార్డులు, గదులను దుండగులు తగలబెట్టి మూడు రోజులు గడుస్తున్న ఎస్పీ కలెక్టర్ వారు చోద్యం చూస్తున్నారా అంటూ డీఎస్పీ ఆఫీస్‌కి కూత వేటు దూరంలో ఉన్న డీపీఓ ఆఫీసును తగలబెడితే అధికార యంత్రాంగం ఏం చేస్తుంది అంటూ అధికార పార్టీ నాయకులు జిల్లాలో లిక్కర్, మైనింగ్, అక్రమ ఇసుక విచ్చలవిడిగా నడుస్తుంటే జిల్లా ఉన్నతాధి కారుల కు కళ్లు మూసుకుపోయాయా అంటూ భూ పంచాయతీలు పోలీస్ స్టేషన్లలో చేయొద్దని ఎస్పీ చెబితే మండల పోలీస్ అధికారులు టానాల లోనే నిర్వహించి సెటిల్మెంట్లు చేస్తూ చట్ట వ్యతిరేకతకు పాల్పడుతు న్నారన్నారు. అదేవిధంగా అధికార పార్టీ నాయకులు గ్రూపులుగా విడిపోయి అధికారాన్ని అడ్డుపెట్టుకొని సెటిల్మెంట్లు



,అక్రమ దందాలు నిర్వహిస్తూ వారి కనసంధానాల్లో అధికారులను పాలిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఎద్దేవాచేశారు. ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని సూచించారు. లేని పక్షం లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐజ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జయన్న, వడ్డెపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ఉండవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్, పట్టణ కౌన్సిలర్ గిత్తల దేవరాజు ,వడ్డేపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాతమ్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగ శిరోమణి, జిల్లా సేవాదళ్ అధ్యక్షురాలు సులోచనమ్మ ,కిసాన్ సెల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు, నాయకులు సాంబశివుడు, బసవరాజు, మద్దిలేటి, మధు మాస్టర్ ,మైనర్ బాబు ,దేవేందర్,రవీందర్ దేవ్ బండ లక్ష్మన్న క్లాస్ పురం రాజు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో చేరాలి



నవతెలంగాణ - ధరూరు

ప్రభుత్వ జూనియర్ కళాశాల కో- ఎడ్యుకేషన్ గద్వాలలో చేరాలని ఆ కళాశాల అధ్యాపక బృందం బుధవారం బాలుర ఉన్నత పాఠశాలలో తమ కళాశాల గురించి పదో తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత ప్రవేశం, ఉచిత పాఠ్య గ్రంధాలు , మినరల్ వాటర్ , బస్ పాస్ సౌకర్యం, స్కాలర్షిప్ సౌకర్యం, విద్యార్థులకు అన్ని గ్రూపులలో చేయడానికి అవకాశం ఉంటుందని వృత్తి విద్య కోర్సులు ఎంఎల్‌టీ, ఎం పీ హెచ్ డబ్ల్యూ , కోర్సులు కూడా ఉన్నాయని వీటన్నిటినీ సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం కోరారు. ఈ కార్యక్రమంలో బీ.పవన్ కుమార్ , ఖలీముల్లా ,జీ . శేఖర్, ఎస్. నరసింహులు ఎన్ .కృష్ణ , ఎస్. వెంకటేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి వినతి

నవతలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలో పనిచేస్తున్నవర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని జర్నలిస్టుల ఆధ్వర్యంలో గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఇతర ప్రాంతాలలో ఏ విధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తున్నారో అదే విధంగా మన ప్రాంతంలో పనిచేసే జర్నలిస్టులకు కూడా త్వరలో ప్రభుత్వ స్థలం కేటాయించి, వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటివెలుగు

గట్టు : మండలంలోని మిట్టదొడ్డి సెల్కాపురం రాయపురం గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓపీ 294మందిని పరిశీలించారు. అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ గ్రామంలో 18ఏళ్ల పైబడిన వారు కండ్లను పరీక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిమ్మప్ప హెల్త్ సూపర్ తాయేరియా, డాక్టర్ నరేష్ , స్వర్ణలత , ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు

నాణ్యమైన పప్పు శనగను తీసుకురావాలి

- జిల్లా కో-ఆర్డినేటర్ అధికారి ప్రసాద్

నవ తెలంగాణ - ఉండవెల్లి

రైతులు నాణ్యమైన పప్పు శనగను మాత్రమే మార్కెట్ కి తీసుకొని రావాలని జిల్లా కో-ఆర్డినేటర్ అధికారి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం అల్లంపూర్ చౌరస్తా లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు తెచ్చిన పప్పు శనగలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి పెడ్డలు, చెత్త పుల్లలు లేకుండా తీసుకురావాలని సూచించారు. అధికారులు ప్రతి రైతు ఆన్లైన్ నమోదు చేసుకున్న వారు మాత్రమే మార్కెట్కు ధాన్యాన్ని తీసుకొని వచ్చి అమ్ముకోవాలన్నారు. ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరను పొందాలంటే నాణ్యతగా ఉండాలని ,లేనియెడల తిరిగి వాపాసు పంపిస్తారని సూచించారు. రైతులకు ఇబ్బంది లేకుండా మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో వసతులు సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘం సీఈవో లు కేశవరెడ్డి కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠాపన

నవతలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని నెట్టెంపాడులో నూతన బస్వ లింగేశ్వర ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్, గ్రామస్తులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. బస్వ లింగేశ్వర ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి , ఆలయ కమిటీ చైర్మన్ వెం కట్రాంరెడ్డి, మండల అధ్యక్షుడు విజయ్, సర్పంచ్ ఫాతిమా బషీర్, ఎంపిటిసి తిపమ్మ, బీఆర్ఎస నాయకులు భీమ్ రెడ్డి, కురుమన్న, చారి, శ్యామ్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి

నవతెలంగాణ - ధరూరు

నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని చైర్మన్ గోంగళ్ల రంజిత్ కుమార్ కోరారు. బుధవారం ఇండియన్ ఫంక్షన్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలోఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో నూతన నాయకత్వమే లక్ష్యంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు కార్యదర్శి లవన్న, మండలాల అధ్యక్షులు విష్ణు,నెట్టెంపాడు గోవిందు, బలరాం,కవి అవని శ్రీ,ఆయా మండలాల ఉపాధ్యక్ష కార్యదర్శులు ప్రేమ్ రాజ్,నజుముల్లా, మునేప్ప, తిమ్మప్ప, దయాకర్, రాము, అంజి భీమన్ గౌడ్,యల్లేశ్,ఉప్పరి కృష్ణ,హానుమేష్,లక్ష్మన్న పరశురాము, జగదీష్, ఆశన్న, నేతన్న, రాజు నాయుడు, కృష్ణ, గోపాల్, చిన్న రాముడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

అయిజ : మండలం సంకపురం గ్రామనికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుర్వ రాముడు గత కొన్ని నెలల కింద ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. బుధవారం ఆయన స్వగృహంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బాధిత కుటుంబ సభ్యులకు బీమా చెక్కును అందజేశారు.